
# దేవత

## - ఇమంది రామారావు



"నువ్వు చాలా అదృష్టవంతుడివిరా.... మళ్ళీ నువ్వు బతికి బట్ట కడతావనుకోలేదు. పద... మనం ఇంటికిపోదాం!" అన్నాడు రాజు.

నేను అప్రయత్నంగా లేచి కూర్చోగలిగాను.

అంటే నేను పూర్తిగా కోలుకోగలిగానన్నమాట.

నేను హాస్పిటల్లో చేరి పదిహేను రోజులయ్యిందని ఎదురుగా కనిపిస్తున్న కేలండరు చెబుతోంది.

అంటే ఈ పదిహేనురోజులూ అపస్మారక స్థితిలోనే... గడిపేశానన్నమాట.

నన్ను భుజాలు పట్టుకొని బయటికి నడిపిస్తున్నాడు రాజు.

"బిల్లు.... అదీ పే చేశారా?" ప్రయత్నం మీద మాట్లాడగలిగేను.

"అన్నీ అయ్యాయి... నువ్వెక్కువ మాట్లాడకుండా ఉంటే మంచిది."

అలాగే అనవసరమయిన ఆలోచనలూ మనసులో పెట్టుకోకు. పద" అంటూ కారు దగ్గరికి నడిచాడు.

భద్రంగా కారులో కూర్చోబెట్టాడు.

ఒక్కక్షణం ఏదో గుర్తుకొచ్చి ఆగాను.

"ఇంతకీ నాకు కిడ్నీ దానం చేసిన వ్యక్తి ఎవరు? ఎక్కడున్నారు? యాంగ్జయిటీగా అడిగాను.

"ఎవరో ఒక లేడీ. ఈ హాస్పిటల్‌లోనే ఉన్నారు!"

"ఈ హాస్పిటల్లోనే ఉన్నారా? ఆమెకెలా ఉంది?"

"హి ఈజ్ ఆల్‌రైట్"

"ఒకసారి చూసి.... మనస్ఫూర్తిగా కృతజ్ఞత చెప్పి వెళ్ళిపోదాం!"

"ఒకటి రెండు రోజుల్లో నువ్వు పూర్తిగా కోలుకుంటావు కదా... అపుడు ప్రశాంతంగా రావచ్చు. మనం చేయవలసిన ఫార్మాలిటీస్ మనం చేయచ్చు!"

"ఫార్మాలిటీస్ అంటున్నావేంటి, ఆమెకేం ఇవ్వలేదా?"

"పుచ్చుకోలేదు!" క్లుప్తంగా చెప్పాడు రాజు... ఎందుకో రాజు నా ప్రశ్నల్ని దాట వేయాలని ప్రయత్నిస్తున్నాడు.

ఈ రోజుల్లో అవసరాన్ని ఆర్థికస్థితిని బట్టి... వేలూ... లక్షలూ గుంజుకుంటున్నారు. డబ్బుని తిరస్కరించిందంటే... ఆమె ఎవరైవుంటారు? తప్పనిసరిగా తెలిసినవాళ్ళై ఉంటారు. కాదు కావలసిన వాళ్ళై ఉంటారు. ఎవరా కావలసినవాళ్ళు?...

"రాజూ... ప్లీజ్... టెన్షన్‌తో నన్ను చంపకు. ఒకసారి చూసి వెళ్ళిపోదాం.. ఈ హాస్పిటల్లోనేగా ఉంటున్నది. ప్లీజ్‌రా ఇంత సహాయం చేసినవాడివి... ఈ విషయంలో ఎందుకు తప్పించుకుంటున్నావో అర్థం కాలేదు. నిజంగా నేను కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకునేవాడివే అయితే నేను చెప్పినట్టు విను. పద!" దాదాపు వాడి కాళ్ళు పట్టుకున్నంత పనిజేశాను.

రాజు బలవంతంగా వెనక్కి తిరిగి... నాకు ప్రాణదానం చేసిన ఆ త్యాగమయి రూమ్‌కేసి నడిచాడు. నేను ఫాలో అయ్యాను. అప్పటివరకు నాలో చోటు చేసుకున్న వీక్‌నెస్ మటుమాయం అయిపోయింది. ఆమె రూమ్ దగ్గరపడుతున్నకొద్దీ టెన్షన్ ఎక్కువౌతుంది. గుండె వేగం పదింతలయ్యింది.

రాజు తలుపు తెరిచాడు.

బెడ్ మీద నిస్త్రాణంగా పడివుందో స్త్రీమూర్తి.

దగ్గరికెళ్ళబోయాడు.

గుండాగినంత పనైంది. ఆమె..

కళ్ళు పెద్దవి చేసుకుని మరీ చూశాను. ఆమె... దుర్గ!

"దుర్గా!"


నెమ్మదిగా ఆమె కళ్ళు తెరచుకున్నాయి.

"నేను.... నేను దుర్గా!... నువ్వా... నాకు కిడ్నీ ఇచ్చి ప్రాణదానం చేసింది?." ఆ మాటలంటున్నపుడు నా గొంతు వణికింది. నా కళ్ళు వర్షించాయి. అపురూపమైన దుర్గ రూపం మసక మసగ్గా కనిపిస్తుంది.

"ఎ....లా...వు...న్నా..రు?" ఆమె పెదవుల కదలికని బట్టి అర్థం చేసుకోగలిగాను.

బావున్నాను అంటూ తలూపానే గాని మాట్లాడలేకపోయాను.

"నీకెలా ఉంది?" ప్రయత్నం మీద అడగ్గలిగాను.



"మిమ్మల్ని చూశానుగా... తృప్తిగా ఉంది. నిశ్చింతగా... ఉంది!"

ఒక్కో అక్షరం గొంతులోంచి కాదు... గుండెల్లోంచి వస్తున్నట్లుగా అనిపించింది.

ఇంతలో డాక్టరు వచ్చాడు.

"మీరిక్కడెందుకున్నారు?" సీరియస్‌గా అడిగాడు నన్ను. ఏదో సర్ది చెప్పబోయాను. ఆయన కళ్ళు నిప్పులు చెరుగుతున్నై.

"చదువుకున్నవాళ్ళు కూడా ఇలా బిహేవ్ చేస్తే ఎలా అండీ? ప్లీజ్ గెట్ అవుట్ ఫ్రం హియర్!" వెళ్ళకపోతే మెడపట్టుక గెంటేలా ఉందాయన




ధోరణి.

"డాక్టరుగారూ..... దుర్గ పరిస్థితి ఎలా ఉంది?"

"ఈజ్ షి ఆల్‌రైట్?... ఎనీథింగ్ ప్రాబ్లమ్? అన్నాను అభ్యర్థనగా. ఆ మాటడుగుతున్నపుడు అభ్యర్థనగా నాకళ్ళలో నీళ్ళూరాయి. దుర్గ నన్ను వారిస్తున్నట్లుగా తల అడ్డంగా ఊపింది. అది గమనించిన డాక్టర్

"చూడండి. ఇంకాస్సేపు మీరిక్కడుంటే మీకూ ఆమెకూ ఇద్దరికీ ప్రాబ్లమే! ప్లీజ్ డూ యాజ్ ఐసే అయ్‌విల్ టేక్కేర్ ఆఫ్ హర్!" అన్నాడు.

చేసేది లేక "రేపు కలుసుకోవచ్చా డాక్టర్" నీరసంగా అడిగాను.

"ఓసారి ఫోన్ చేసి... పొజిషను కనుక్కొని.... కలుసుకోండి!" అంటూ తిరిగి సమాధానం కోసం నావైపు చూడకుండా వెళ్ళిపోయాడు.

"దుర్గా... నేను వెళ్ళి రేపు రానా?" కంట్రోల్ చేసుకోలేని నా కన్నీళ్ళు ప్రశ్నించాయ్.

"అలాగే!" అన్నట్లుగా చెంపలను తాకుతూ జారిపోతున్న ఆమె కన్నీళ్ళు సమాధానమిచ్చాయ్.

రాజుని తోడు తీసుకుని.... భారంగా బయటికి నడిచాను.

✳ ✳ ✳

"అసలెవర్రా ఆమె?.... నీకెలా తెలుసు?" రాజు కళ్ళల్లో చిరాకు... గొంతులో అదోరకమైన ఆయిష్టతాభావం తొంగిచూశాయ్.....

ఎవరని చెప్పను!

ఏమని చెప్పను:

ఆమె నా జీవితంలో తారసపడ్డ ఆరాధ్యదేవతని చెప్పనా? గతం నా కళ్ళముందు తళుక్కుమంది.

అవి నేను బుట్టాయి గూడెంలో.... ఐ.ఎల్.టి.డి. కంపెనీలో గ్రేడింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న రోజులు. ఫ్రెష్‌గా కాలేజీ నుంచి సరాసరి ఉద్యోగంలోకి ఊడిపడ్డవేమో చాలా హుషారుగా ఉండేవాణ్ని.

ఓ రెండు వందలమంది ఆడవాళ్ళు పొగాకు గ్రేడింగ్ చేస్తూ ఉంటారు.

గ్రేడింగ్ చేస్తున్నపుడు కూనిరాగాలు, కులాసా కబుర్లు మామూలే... చాలా సరదాగా ఉండేది. గంటలు క్షణాల్లా గడిచిపోయేవి.

నేను ప్యాక్ చేసిన పొగాకు గ్రేడింగ్‌ని ఫైనల్‌గా వెరిఫై చేస్తుండగా ఒకమ్మాయి అమాంతం నన్ను వెనక్కి నెట్టింది. తృళ్ళి క్రిందపడ్డాను. మిగతా ఆడవాళ్ళంతా నవ్వారు.

"ఎందుకు నవ్వుతారు?" అరిచినంత పనిచేసింది. అంతా ఆగిపోయారు. ఎప్పుడూ కిలకిల నవ్వుతూ కళకళ్లాడుతూ ఉండే ఆమె మొహంలో సింధూరం పూసినట్టయింది. ఆమె కళ్ళు దేనికోసమో వెదుకుతున్నాయి. ఆమె చేతిలో చెప్పుంది. ఆమె చూపు ఒక చోట ఆగిపోయింది. కొండతేలు... ధైర్యంగా చెప్పుతో చావబాదింది. ఆ తేలుని చూస్తే ఒళ్ళంతా గగుర్పాటుగా ఉంది.

"మీ పక్కనే తేలుండటం చూశాను. అందుకే.." అంటూ ఆగిపోయింది. భయం భయంగా చూస్తూ.

"థాంక్యూ. థాంక్యూ వెరీమచ్.... మీ పేరు?" అంతవరకు ఆమె పేరు తెలుసుకోవలసిన అవసరం రాలేదు.

"దు....ర్గ!"

"మీరు పాటల్లోనూ, పనిలోనే కాదు.... మంచితనంలోనూ ఫస్టేనన్నమాట" అన్నాను సిన్సియర్‌గా.

ఆమె సిగ్గుపడిపోయింది. మిగతా వాళ్ళంతా ముసిముసిగా నవ్వుకున్నారు. దుర్గ కళ్ళు ఇబ్బందిగా కలయచూశాయి.

"నో ప్రాబ్లమ్... మీ పని మీరు చూసుకోండి. సాయంత్రం మీ ఇంటికొస్తాను. మీ ఇల్లెక్కడ?" అనడిగాను. చెప్పింది.

✳ ✳ ✳

"మా బామ్మ పేరు సూరమ్మ. నాకు అమ్మా నాన్నా ఫ్రెండూ అన్నీ తనే. చిన్నప్పట్నించీ గారాభంగా పెంచింది. అందుకే అల్లరెక్కువ చేస్తుంటాను. మీకు తెలుసా! అల్లరి చేయకపోయినా... ఆట పట్టించకపోయినా ఏదో... ఏదోలా ఫీలవుతాను... బామ్మ వంటలు బ్రహ్మాండంగా చేస్తుంది. ఈరోజు మీరు భోంచేయవలసిందే!" అంది దుర్గ.

దుర్గని "సైట్"లో చూసిందానికీ... ఇంటి దగ్గర చూసిందానికీ చాలా వ్యత్యాసం కనిపించింది.

అసలే పెద్ద కళ్ళు. కాటుక పెడితే ఇంకాస్త

పెద్దకళ్ళుగా .... మింగేసేలా కనిపించాయి. అందమయిన పెదవులు విచ్చుకున్నపుడల్లా... వెన్నెల విరబూసినట్లనిపించేది. నన్ను రెప్పార్పకుండా చూస్తూ... నా మాటలు వింటూ... తిరిగి సమాధానం చెబుతున్నపుడు ముక్కుపుటాల మీద తేలిపోయిన నవ్వు.. ఎంత అందంగా కనిపించేది. అందానికి అందంలా అనిపించేది.

"ఏవిటలా అయిపోయారు?" సన్నగా నవ్వుతూ అడిగింది. ఇంతవరకు నేనేదో ట్రాన్స్‌లో ఉండిపోయాను. తేరుకున్నాను.

"ఏవిటండీ... ఒక్కసారే అలా డల్ అయిపోయారు. ఏమైనా మాట్లాడండి!" తను ఉత్సాహంగా ముందుకు జరుగుతూ అడిగింది.

"హూం... ఏం మాట్లాడను? భగవంతుడెందుకు ఇంత స్వార్థంగా ప్రవర్తిస్తాడా అని ఆలోచిస్తున్నాను!"

"ఏ విషయంలో?"

"అందం విషయంలో"

"అర్థం అయ్యేలా చెప్పండి!"

"ఏం! అందమంతా మీ ఒక్కరి సొత్తు చేయకపోతే కొంత మాలాంటి వాళ్ళకి పంచొచ్చుకదా!"

"మీరు అందంగా కవిత్వం కూడా చెప్తారే!"

"ఇది నిజం! ప్రామిస్!" అప్రయత్నంగా ఆమె చేతిలో చెయ్యి వేశాను.

కరెంట్ షాక్ తగిలినట్లనిపించింది.

ఎంత అద్భుతమైన స్పర్శ. ఆ చేతిని విడిచిపెట్టాలనిపించలేదు. వింత విద్యుత్తు రాజుకుంటోంది.

"బామ్మా" అంది.

చటుక్కున చేతులు వెనక్కి తీసుకున్నాను. జలపాతంలా నవ్వింది.

"మీ నవ్వులో అందమైన జలపాతపు సవ్వడి ఉంది!"

"ఇంకా!"

"మీ స్పర్శలో... ఏదో అవ్యక్తమైన అనుభూతి ఉంది!"

"ఇంకా!"

"అసలు మీదగ్గర ఏదో..ఏదో వినూత్నమైన పరిమళం వస్తోంది!"

"ఇంకా"

"ఏం... నవ్వులాటగా వుందా మీకు.. ఇవతల నేను సిన్సియర్‌గా చెబుతుంటే...

మధ్యలో కోతిలా రెస్పాన్సిస్తారేం?" చిరుకోపంతో అడిగాను.

"మనమంతా కోతినుంచే పుట్టాం కదా ... అందకనేమో" చురకేసింది సైలెంట్‌గా.

దుర్గ సమయస్ఫూర్తికి మెచ్చుకోకుండా ఉండలేకపోయాను. మనసులో ఉన్నది మాటల్లో చెబితే కవిత్వమంటుంది... భలే చిక్కొచ్చి పడింది. సన్నగా నవ్వుకున్నాను.

"ఏవిటి.... మీలో మీరే నవ్వుకుంటున్నారు?" దగ్గరగా జరుగుతూ అడిగింది. ఇంతలో ఏవో డిషెష్ వచ్చి పడ్డాయి. సూరమ్మగారు వెరైటీ పిండివంటలు చేశారు. "మా బామ్మ బ్రహ్మాండంగా చేస్తుంది. అఫ్‌కోర్స్ నేనంతకంటే బాగా చేస్తాననుకోండి!" అంది చిలిపిగా.

"అవును బాబూ.... మా 'దుర్గ' చేత్తో ఏంచేసినా అమృత సమానంగా ఉంటుంది. ఒకసారి తిన్నవాళ్ళు జీవితంలో మరిచిపోలేరు!" కనఫర్మ్ చేశారు సూరమ్మగారు.

"అలాగా!" అన్నట్లు దుర్గ కళ్ళల్లోకి చూశాను.

"అవును!" అన్నట్లు బరువుగా కనురెప్పలు మూసింది.

"మీవాళ్ళు పెళ్ళి సంబంధాలేవైనా చూస్తున్నారా బాబూ!" సడన్‌గా అలా ఎందుకడిగారో సూరమ్మగారు అర్థంకాలేదు.

బ్లాంక్‌గా ఉండిపోయాను.

"అదేంటి... మీరు పెళ్ళి చేసుకోరా? చిలిపిగా రెట్టిస్తూ అడిగింది దుర్గ.

"మంచి అమ్మాయి దొరకాలిగా" అన్నాను.

"మంచి అమ్మాయిలు దొరకరు, వెదుక్కోవాలి... నిరీక్షించాలి... తపస్సు చెయ్యాలి!"

"నన్నన్నారు.... మీరు కవిత్వం చెప్తున్నారు!"

సహవాస సదోషం!"

సూరమ్మగారు ఫక్కున నవ్వారు.

ఏంటమ్మా... చిన్నప్పట్నించి కలసిమెలసి తిరిగినట్లు... ఎందుకలా ఏడిపిస్తున్నావ్? చిరుకోపం ప్రదర్శిస్తూ అడిగారు సూరమ్మగారు.

"చిన్నప్పట్నించే అని ఎందుకనుకోవాలి? జన్మ జన్మల బంధం అనుకోవచ్చుగా" కళ్ళు పెద్దవి చేస్తూ అడిగింది.

"సరే... ఏదో ఒకటిగాని... మీరు భోంచేస్తారా? కబుర్లతోనే కడుపు నింపుకుంటారా?" సూరమ్మగారు మందలించారు. భోజనాలకు కూర్చున్నాం.

కొత్తల్లుడికి యిలాగే భోజనాల విషయంలో శ్రద్ధ తీసుకుంటారేమో... కావలసిన ఐటమ్సన్నీ ఉన్నాయి. పాయసం... తాంబూలంతో సైతం తృప్తిగా భోంచేశాం.... సూరమ్మగారు తన పనిలో పడిపోయారు. మేం పెరటిలో వేపచెట్టు క్రింద కూర్చున్నాం. పండువెన్నెల పిండార బోసుకున్నట్లుంది.

"తాంబూలం ఇంకా వేసుకోలేదేం?"

"శుద్ధి చేసి ఇవ్వాలి!" అన్నాను.

"ఏం... తాంబూలం మైల పడుతుందా?"

"కాదు... మనసు పడుతుంది?"

"ఏమని?"

"అది... ఒకసారి... మీరు... వేసుకొని... నాకిస్తే... ఇంకా... ఇంకా బావుంటుందని" అన్నాను.

"చిచ్చీ ఎంగిలికదూ!"

"అమృతం అనుకోవచ్చుగా!"

"సరే.." అంటూ చటుక్కున నా చేతిలో తాంబూలం తీసి వేసుకుంది. చటుక్కున ఆమె నోట్లోని తాంబూలం బలవంతంగా లాక్కున్నాను. తియ్యని పెదవుల 'రుచి' నన్నేవో లోకాలకు తీసుకుపోయింది. ఆ పెదవులు విడిచిపెట్టలేదు. విడిచిపెట్టాలనిపించలేదు. బలవంతంగా విడిపించుకుంది.

"చిఛీ... మైలశుద్ధి చేయాలని 'మైల పరుస్తారా' అంది తీయగా నొచ్చుకుంటూ.

"మీ అందం నన్ను పిచ్చెక్కిస్తుంది!"

"మీరొచ్చినప్పట్నించీ చూస్తున్నా పిచ్చి చూపులు అర్థమౌతూనే ఉన్నాయిలెండి!"



## డిసెంబర్‌లో 'పేస్'ను వివాహమాడనున్న 'మహిమ'

టెన్నిస్ క్రీడాకారుడు లియాండర్‌పేస్, ప్రముఖ బాలీవుడ్‌నటి మహిమాచౌదరిల వివాహం డిసెంబరులో జరుగనుంది. వీరికి వివాహం జరుగనున్నట్లు గత సంవత్సరం నుంచి పుకార్లు వస్తున్నప్పటికీ ఇప్పటికి ఖరారైనట్లు పేస్ సన్నిహితులు తెలిపారు. దసరా ఉత్సవాలకు మహిమ కోల్‌కతాకు వచ్చి అనేక కార్యక్రమాలలో పాల్గొంది. ఆ సమయంలో మహిమ, పేస్ తండ్రి డాక్టర్ వేస్‌పేస్‌తో కలిసి వావాహ విషయం చర్చించిందనీ, పేస్ తండ్రి డిసెంబర్‌లో వీరిద్దరికీ వివాహం జరిపించడానికి అంగీకరించారని తెలుస్తోంది. ఈ వివాహంతో బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమకు మరో హీరోయిన్ దూరం అయ్యే అవకాశముంది.

"అందుకే మీరు కావాలి!"

"అంటే!"

"అయ్... వాంట్ యూ..." అంటూ అప్రయత్నంగా కౌగలించుకున్నాను. దుర్గ ప్రతిఘటించలేదు. ఒకరి గుండె చప్పుడు మరొకరికి లయబద్ధంగా వినిపిస్తోంది. దుర్గ నిట్టూర్పుల్లో అగ్గిసెగలు విడుస్తోంది. నా పరిస్థితి అదే.. చటుక్కున నా పెదవులందుకుంది. నాటుగా... మోటుగ్గా కొరికింది. తీయని బాధ...

"నేనంటే... మీ ... కిష్టమా?"

"వూం.....?"

"ఎం......త?"

"ఇం.....త!" కలువల్లాంటి కళ్ళమీద సున్నితంగా ముద్దుపెట్టుకున్నాను. పరవశించిపోయింది. తన అణువణువులోకి నన్ను ఆహ్వానిస్తోంది.

"ఏనాటికైనా... ఏ జన్మకైనా..."

నాతోడునీడగా.... నీచేయి వీడక" హస్కీగా... సుమంగళి చిత్రంలో పాటపాడుతోంది. ఆశ్చర్యం.... దుర్గ అంత గొప్పగా పాడుతుందని నాకు తెలీదు. అలా ఆడుకున్నాం..... పాడుకున్నాం..... అలసిపోయాం..... ఆదమరిచి నిద్రపోయాం.

✳ ✳ ✳

సైట్‌లో దుర్గని చూడ్డానికి సిగ్గేసింది.

"సారీ దుర్గా!"

"ఎందుకూ?"

"రాత్రి జరిగిందానికి"

"నేనే చెప్పాలి సారీ... నా అల్లరితో రెచ్చగొట్టేనేమో" చిన్నగా అంది చిలిపిగా నవ్వుతూ. అంతా మమ్మల్నే చూస్తున్నారు. మునుపటిలా దుర్గని చూడలేకపోతున్నాను. ఫ్రీగా మాట్లాడలేకపోతున్నాను. మా ఇద్దరి మధ్య ఏదో ఉందన్న విషయం అందరికీ అర్థమైపోయింది. గొణుక్కుంటున్నారు. చెవులు కొరుక్కుంటున్నారు.

సాయంత్రం... పనయిపోయాక... దుర్గ ఒంటరిగా నడిచివెళ్తుంది. దుర్గమ్మగుడి మీదుగా నేనుంటున్న రూమ్‌కి వెళ్ళాలి. నా రూమ్ దాటిన తర్వాత దుర్గ ఇల్లు. దుర్గని ఫాలో అయ్యాను.

"దుర్గా!"

వెనక్కి తిరిగిచూసింది.

"కాస్సేపు అమ్మవారి దగ్గర కూర్చుని వెళ్దామా?" ఆశగా అడిగాను.

"అంతా మనల్నే గమనిస్తున్నారు!" నెమ్మదిగా అంది.

"పోనీ.... మీ ఇంటికి రానా?"

"కుదరదు... రాత్రి మన భాగవతం బామ్మ చూసింది. నిప్పులు చెరుగుతుంది. మీరు వస్తే ఇద్దర్నీ ఒకే వేటుకి నరుకుతుంది!" దుర్గ ముఖంలో భయం.

"రాత్రి మనం తొందరపడ్డాం కదా!"

"ఇప్పుడాలోచించి ప్రయోజనం ఏమిటి?" ఆమె గొంతులో ఏదో బాధ.. ఏదో ఆందోళన..

"సారీ!"

"ఈ రెండక్షరాలూ మన జీవితాల్ని బాగుచిద్దలేవుగా"

"అయితే నన్నేం చేయమంటావు?"

"చెయ్యడానికేంకేం వుంది?"

దుర్గ ఒక్కోమాటా కొరడా ఝుళిపిస్తున్నట్లుంది. సూటిగా గుండెల్ని తాకుతుంది.

"దుర్గా.... నీతో కొన్ని విషయాలు సిన్సియర్‌గా చెప్పాలి!"

"అదిగో దుర్గమ్మ... అక్కడ చెప్పండి... అక్కడ చెప్తే నాతో చెప్పినట్టే" నా సమాధానం కోసం ఎదురు చూడకుండా వడివడిగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

'దుర్గ' మాటల్లోని దృఢమైన విశ్వాసం నా చెంప చెళ్ళుమనిపించినట్లయింది.

✳ ✳ ✳

'దుర్గ'ని ఒక్కక్షణం చూడకపోతే పిచ్చెక్కినట్లయిపోయేది. చూసినా పిచ్చెక్కేది - అలా ప్రతిరోజూ.... ఓ తీయని నరకంలా అనుభవించాను. సీజను అయిపోవచ్చింది. ఇంక 'ఫేర్‌వెల్ పార్టీ' ఆ తర్వాత మళ్ళీ మరో ఆరుమాసాలు కనిపించరెవ్వరు. మళ్ళీ సీజను వచ్చేకే కలుసుకోవడం... 'దుర్గ'ని విడిచివెళ్ళగలనా? దుర్గ లేని బ్రతుకు.... బ్రతుకేనా? తనెలా ఫీలవుతుందో... నేను తనను కోరుకుంటున్నట్లుగా... తనూ నన్ను కోరుకోవాలిగా... తనకిష్టం లేకపోతే ఎందుకు కమిట్ అవుతుంది. ఆ రాత్రి నిద్రపట్టలేదు.. తెల్లారితే ఫేర్‌వెల్‌పార్టీ... ఆ తర్వాత ఎవరిగూళ్ళకు వారు చేరుకోవడం... ఇంతేనా?... నో... నో... అలా జరగడానికి వీల్లేదు... ఏవేవో ఆలోచనలు మెదడుని తొలిచేస్తున్నాయి.

చటుక్కున ఎవరో నుదురుమీద ముద్దు పెట్టుకోవడంతో త్రుళ్ళిపడి చూశాను "దు....ర్గ!" ఎగ్జయిటింగా అరిచేను.

"ష్... అదే వద్దు. ఇంట్లో బామ్మ కళ్ళు... వీధిలో వాళ్ళ కళ్ళు కప్పి వచ్చాను. ఎవరైనా మీ అరుపులు విన్నా, మనల్ని ఇలా చూసినా... మీరు మిగలరు. మా కులం కట్టుబాటు అది!" అంది నెమ్మదిగా వార్నింగ్ ఇస్తున్నట్లుగా.

"ఇంతకాలం నాతో ఎందుకు మాట్లాడలేదు?"

"ఇప్పుడది అవసరమా! ట్యూబ్‌లైటు... రేపు మీరేం చేయబోతున్నారో చెప్పండి!"

"చెప్పు... నువ్వేం చేయమంటే అదే చేస్తాను!"

"కోతి కబుర్లొద్దు. టైము లేదు... టైమ్ వేస్ట్ చేయకుండా మాట్లాడు!"

"టైమ్ వేస్ట్ చేసింది నువ్వా... నేనా?"

"అదిగో మళ్ళా...?"

"సరే. నేను మీ ఇంటికొస్తాను. మీ బామ్మతో మాట్లాడతాను. నేను జీవితంలో పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే చేసుకుంటానని తెగేసి చెప్పేస్తాను!" అన్నాను.

"చెప్తే ఏం జరుగుతుందో తెల్సా"

"పెళ్ళి చేస్తారు!"

"పెళ్ళి చేస్తారు. మేళ తాళాల్తో కాదు. కర్రలూ,, కత్తుల్తో..." సీరియస్‌గా అంది.

"అయితే... నన్నేం చేయమంటావ్?"

(22వ పేజీ చూడండి)



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భరూచా

నవంబర్ 1వ తేదీ సుప్రీంకోర్టు 30వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ శామ్ ఫిరోజ్ భరూచా ప్రమాణస్వీకారం చేశారు. 64ఏళ్ళ జస్టిస్ భరూచా చేత రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ రాష్ట్రపతి భవన్‌లోని అశోకాహాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయితోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. జస్టిస్ ఎస్. పి భరూచా ఆరునెలలు మాత్రమే ఈ పదవిలో కొనసాగుతారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత నియామకాన్ని త్రోసిపుచ్చుతూ తీర్పు నిచ్చి జస్టిస్ భరూచా సంచలనం సృష్టించారు. అంతేకాకుండా కన్నడ చలన చిత్ర నటుడు రాజ్‌కుమార్‌ను వీరప్పన్ అపహరించుకుపోయిన సమయంలో కూడా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు వీరప్పన్‌కు లొంగిపోకుండా కఠినమైన తీర్పు ఇచ్చారు.

(19వ పేజీ తరువాయి)

"ఏదయినా మంచి కబుర్లు చెప్పండి. జన్మజన్మలకు గుర్తుండిపోయే మంచి కబుర్లు చెప్పండి" ఒళ్ళో వాలిపోతూ అంది దుర్గ టాపిక్ మారుస్తూ.

"దుర్గా! ఇంతకాలం నాతో ఎందుకు మాట్లాడలేదు?" అసలు నన్నాకర్షించాలని మొదట్నించీ ఎందుకు ప్రయత్నించావ్? ఎందుకు రెచ్చగొట్టావ్? ఎందుకంత సిన్సియర్‌గా కమిటయ్యావ్? ఇపుడు ఎందుకు కావాలని అంత దూరంగా వుంటున్నావ్?" అడగాలనుకున్న నాలుగుమాటలూ అడిగేశాను.

"అన్నిటికీ కారణాలుంటాయి... ఆకలిగా ఉంది. ఏవుంది?" ఛలాకీగా అడిగింది.

తుళ్ళిపడ్డాను.

"అర్ధరాత్రి సమయంలో... బ్రహ్మచారి కొంపలో ఏవుంటాయి?"

"బ్రహ్మచారి కొంపలో 'మనసుంటుంది..' హస్కీగా అంది దుర్గ.

"మనసు కడుపు నింపుతుందా!" సూటిగా అడిగాను. దుర్గ ముందుకు వంగి చటుక్కున నా పెదవులందుకుంది. తీయని అనుభూతి... ఏదో మత్తైన... గమ్మత్తైన ఆనందం.... మా ఇద్దరిలో చోటు చేసుకుంది... రసిక ప్రపంచంలో రాజ్యమేలుతున్నాం... క్షణాలు... నిముషాలు... గంటలు... గడుస్తున్నాయ్.

"ఎవర్రా అది!" ఎవరో గుంపు మా వైపు వస్తున్నారు. తుళ్ళిపడి లేచాం. మమ్మల్ని చుట్టుముట్టారు. కదిలితే నరికేస్తాం అన్నట్లు కసిగా చూస్తున్నాయి వారి చూపులు. సూరమ్మ కళ్ళు చింత నిప్పులు చెరుగుతున్నై.

"ఎంతకు తెగించావురా దరిద్రుడా... మా గూడెం కట్టుబాట్లు తెలిసి కూడా ఇంతకు తెగించి... నా మనవరాలి జీవితం నాశనం చేస్తావా? నువు బతకడానికి వీల్లేదు" ఉక్రోషంగా అంది సూరమ్మ.

నేను ముద్దాయిలా తలదించుకున్నాను.

"ఇంకా లక్షమాట లెందుగ్గానీ... తెల్లారకముందే వీడి బతుకు తెల్లారిపోవాల. ఈ సెట్టుక్కట్టి... నిప్పంటిచేస్తే కాలిబూడిదై పోతాడు. మన కులానికి పట్టిన కళంకం మాడి మసై పోద్ది" తీర్పు చెప్పాడు గూడెం పెద్ద. మిగతావాళ్ళు వంత పలికేరు.

"ఒద్దు... ఆ పని చేయద్దు.. ఇందులో తప్పేవన్నా వుంది అంటే ఆ తప్పు నాది. శిక్ష ఏదైనా వెయ్యాలీ అనుకుంటే ఆ శిక్ష నాకు వెయ్యండి!" అంది. గొంతు జీరబోయింది. దుర్గ కళ్ళు ఎర్రబారాయి.

సూరమ్మ దుర్గ నోరు నొక్కేసింది. అయినా దుర్గ వినిపించుకోలేదు. బలవంతంగా బామ్మ చెయ్యిని పెకిలించుకొని,

"ఇంకా కులాలూ.... మతాలు.. కట్టుబాట్లూ ఈ ముసుగులో మగ్గిపోతున్నా... ఇద్దరు మనుషులు ఒకటవ్వకూడదా? కోరుకున్న మనిషిని మనువాడకూడదా?" సూటిగా అడిగింది.

"అదెలా కుదురుద్ది. మన కులపోడు కాదు కదా... గూడెం కట్టుబాటుకి ఎవరైనా తల ఒగ్గవల్సిందే!"

"ఆవిణ్ణి పెళ్ళి చేసుకోకపోతే తప్పు, చేసుకుంటే తప్పెలా అవుతుంది. ఈ కట్టుబాటు చేసింది ఎవరు? మీరేకదా.... మీరే సవరిస్తే... రెండు జీవితాలు ఒకటై నూరేళ్ళు బతుకును పండించుకుంటాయి కదా?"

"అవన్నీ కుదర్దు. శిక్షపడాల్సిందే. నువ్వు అనుభవించాల్సిందే" తెగేసి చెప్పాడు కులపెద్ద.

"లేదు.. శిక్ష నాకు పడాలి... తప్పు చేసింది నేను. చేయడానికి రెచ్చగొట్టింది నేను.. అతడ్ని విడిచిపెట్టండి. లేదా.. మీ కళ్ళముందే" చటుక్కున పిడిబాకు గూడెం పెద్ద బొడ్డులోంచి లాక్కుంది. "ఇప్పుడే... ఇక్కడే మీ అందరి సమక్షంలో పొడుచుకు చస్తాను... ముందు ఆయన్ని... ఊరి పొలిమేరవరకు సాగనంపండి. పదండి... నేనూ వస్తాను... తెల్లారేసరికి... ఈ రచ్చ తెల్లారిపోవాలి" అంటూ అపరకాళిలా కళ్ళెర్రచేస్తూ ముందు నడిచింది. ప్రతిమల్లా ఆమెను అనుసరించాం.

* * *

గతం... నా కళ్ళముందు మెరిసి...... మాయమయ్యింది.

అలా రెండవసారి ప్రాణదానం చేసిన దుర్గ మూడవసారి తన కిడ్నీనే దానం చేసి మరోసారి తన ప్రేమను చాటుకుంది. అటువంటి త్యాగమూర్తికి ఏమివ్వగలమ? ఎలా కృతజ్ఞత తెలుపుకోగలను?

"రాజా నేనర్జంటుగా దుర్గని చూడాలి!" అన్నాను. రాజా అదోలా మొగం పెట్టాడు.

"నీకిష్టముండదని తెలుసు. నీకు నేను బ్రతకాలి. నాకు తను బ్రతకాలి. నువ్వు నన్ను బ్రతికించుకోవాలని ఆరాటపడుతున్నావ్. నేను తనని బ్రతికించుకోవాలని తపిస్తున్నాను. నీ మాట కాదని వెళ్తున్నందుకు సారీ" అంటూ బైటికి నడిచి ఆటో ఎక్కాను. హాస్పిటల్‌లో దుర్గ బెడ్ దగ్గరకెళ్లేసరికి... దుర్గ... నన్ను చూడగానే సన్నగా నవ్వుతూ కనిపించింది.


"వచ్చారా... రారేమో అనుకున్నాను" బాధని బయటికి వ్యక్తం చేయకుండా అంది.

"ఎంత మారిపోయావు దుర్గా. ఆ కళ్లల్లో కోటి ప్రభల వెలుతురు ఏమైపోయింది. ఆ పెదవుల మీద సమ్మోహనం చేసే నవ్వు... ఆ నవ్వు ఏమైపోయింది? అసలు నువ్వేమైపోయావు? పెళ్ళి చేసుకున్నావా? పిల్లలు ఎంతమంది? ఇక్కడికెందుకొచ్చావ్? నన్నెలా చూశావ్? నన్నెలా గుర్తుపట్టగలిగావ్?" ప్రశ్నల వర్షం కురిపించాను.

"అవన్నీ ఇపుడెందుకు? విధి మనల్ని విడదీసింది. మళ్ళీ ఆ విధే కలిపింది. నేను పెళ్ళి చేసుకుంటానని ఎలా అనుకున్నారు? ఆడది జీవితంలో ఒకసారే మనసిస్తుంది ఒక్కరికే

## అదుకున్న మోడలింగ్

మధ్య తరగతి కుటుంబంలోంచి వచ్చిన ప్రియంశుకి ఢిల్లీ నుంచి ముంబాయి వచ్చాక బ్రతకడం కష్ట సాధ్యమైంది. ఓ ఫ్రెండ్ ఇంట్లో తల దాచుకున్నాడు. ఒక రోజు డిగ్‌జామ్ కంపెనీ వాళ్ళు పిలిచి మోడలింగ్ ఆఫర్ ఇచ్చారు. తరువాత పోర్‌స్క్వేర్, శాంటిగో, విల్స్ సిగరెట్స్ మోడలింగ్‌తో పాపులరయ్యాడు. ఈ రోజు సినిమా నటుడిగా వెలుగొందుతున్నా ఆ రోజు 'మోడల్ ఆర్టిస్ట్‌గా' ప్రదర్శనలివ్వడంలోనే కొండంత తృప్తి వుందంటాడు.





## ఎక్స్ట్రాలంటే ఇవే!

మోడలింగ్ చేశాక యాక్టింగ్‌చేయడం చాలా కష్టం అంటాడు హిమాంసుమాలిక్. "సినిమాల్లో మనం ఏ పాత్ర చేస్తున్నా, మనమీద మనం చేసిన మోడల్ ఇమేజ్ పడుతుంది. అది వెంటాడుతుంది.దాన్ని అధిగమించడం చాలా కష్టం! అందుకే ఇక ముందు ఎంత ఎమౌంట్ ఆఫర్ చేసినా మోడలింగ్ జోలికి పోకూడదనుకుంటున్నాను" అంటాడు. (ఇంతకీ ఆఫర్ చేసింది ఎవరు?)

మనసిస్తుంది. మీకు తనువూ, మనసూ రెండు ఇచ్చేశాను. అదే నేను కోరుకున్న జీవితం. మీతో నా పెళ్ళి జరగదని తెలుసు. జరిగితే మీరు బ్రతకరనీ తెలుసు. అందుకే మిమ్మల్ని మా గూడెం నించి తప్పించడానికి అంత సాహసించాను. తర్వాత నన్ను వెలివేశారు. బామ్మ పోయింది. గూడు విడిచిపెట్టిన పక్షిలా తిరిగాను. ఎన్నో మజిలీలు, ఎన్నో అనుభవాలు... ఈ హాస్పిటల్‌లో ఆయాగా చేరాను. నా గతం ఎవరికీ తెలీకుండా నవ్వుతూ గడిపేయడం నేర్చుకున్నాను. ఒకరోజు మిమ్మల్ని సీరియస్ కండిషన్‌లో చూశాను. విషయం మీ ఫ్రెండ్‌నడిగి తెలుసుకున్నాను. నా జీవితం మీకోసం ఉపయోగపడితే అంతకంటే తృప్తి ఇంకేముంటుంది? సరే... నాగురించి చెప్పాను. మీ గురించి చెప్పండి.. పిల్లలెంతమంది.. ఏం చదువుతున్నారు? మీరెలా ఉన్నారు! మీ శ్రీమతి మీరు కోరుకున్నట్లు అందాల రాశేనా? సౌందర్యాన్ని ఆరాధించే మీరు... సౌందర్యరాశినే చేసుకొనుంటారు... చెప్పండి... ప్లీజ్!" అంటూ ఆశగా నా కళ్ళల్లోకి చూసింది.

"ప్రేమించడం... త్యాగం చేయడం నీ ఒక్కదానికే తెలుసనుకుంటున్నావా దుర్గా... ఆడదే కాదు... మనసున్నవాళ్ళెవరైనా... ఆడవారైనా... మగవారైనా... ఒక్కసారే మనసిస్తారు.. అంతే! నేను పెళ్ళి చేసుకోలేదు. నిన్ను చూసిన కళ్ళతో ప్రపంచంలో ఇంకే అందాన్ని చూడలేను. నిన్ను తాకిన చేతులతో ప్రపంచంలో ఏ అపురూప సౌందర్యవతినైనా తాకలేను. అసలు నువ్వులేని ఈ ప్రపంచంతో నాకు సంబంధం లేదు. నువ్వే నా ప్రపంచం, ఏదో బ్రతుకుతున్నాను. ఒంటరి బ్రతుకు... బ్రతకాలి గనుక బ్రతుకుతున్నాను. భగవంతుడు కనికరించాడేమో నిన్ను కలిపాడు. దుర్గా... ఇకనీ ఒడి చాలు!" గాఢంగా కావలించుకున్నాను. భోరున ఏడ్చేశాను. నన్ను గుండెకేసి హత్తుకుని... లాలనగా...తల నిమురుతూ... అంది.

"ఇక్కడా నా దురదృష్టం ఎదురుతిరిగింది. నువు పిల్లా పాపలతో హాయిగా ఉన్నావని మీ ఫ్రెండ్ చెప్పాడు. హాయిగా ఉన్న నీ జీవితంలో ప్రవేశించడం అత్యాశవుతుంది. అందుకే శాశ్వతంగా తప్పుకోవాలని" మెలికలు తిరిగిపోతోంది దుర్గ... దుర్గ చేతిలో పాయిజన్ బాటిల్ ఉంది. చటుక్కున ఆ బాటిల్ లాక్కోబోయాను.

"ప్లీజ్... ఇలాంటి పిచ్చి ప్రయత్నాలు చేయొద్దు. నువ్వు హ్యాపీగా ఉండాలి... నీ జీవితంలోకి వెలుగులా ప్రవేశించినా... నీడలా వెంటాడినా... ఇక నీకా బాధ... నా బాధ ఉండదు. నేను నీలోనే కలిసిపోతున్నాను. నీకు గుర్తుందా... నీ కళ్ళల్లోకి చూస్తూ కన్నుమూయాలని... ఈ ప్రాణం ఎక్కడికో పోదు... నా ప్రాణానికి ప్రాణమైన.... నీ ప్రాణం పదికాలాలు... పదిలంగా కాపాడుకొంటూ వుంటుంది. నీతోనే వుంటుంది. నీలోనే వుంటుంది. నువ్వు పిల్లాపాపలతో హాయిగా వుంటేనే నా ఆత్మకు శాంతి! నా కోరిక తీరుస్తావు కదూ?" అంటూ చేయి చాచింది. ఆ చేతిని లాలనగా తీసుకున్నాను.

తృప్తిగా గుటక వేసింది.

కనుగొనల నుండి కన్నీరు చెంపలను తాకుతూ జారిపోతోంది.

"దుర్గా!"

దుర్గ చూపు నా కళ్లల్లోకి చూస్తూ అలా నిలబడిపోయింది. నేను ఎవరికోసం పుట్టానో నాకు తెలీదు గాని.... దుర్గా... నువ్వు మాత్రం నాకోసం పుట్టావు... నన్ను బ్రతికించుకోవడం కోసం పుట్టావు. ఈ ప్రపంచం దృష్టిలో... నువ్వు ఎవరివో... ఏమో... గాని.... నా దృష్టిలో.... 'దేవత'వి!.. నా ప్రాణదీపానివి. నన్ను బ్రతికించుకున్న అదృశ్యరూపానివి!.... కళ్ళనిండా దుర్గ రూపం!

మనసు నిండా దుర్గ రూపం!... ఆకాశం కంటే ఎత్తుగా కనిపిస్తోంది.

❋

